PEOPLES DAIRY
RNI NO: TEL/TEL/2009/28544
# పీపుల్స్ డైరీ
విలువలతో కూడిన నిష్పక్షపాతమైన జర్నలిజం

రిపోర్టర్లు కావలెను
రాష్ట్రవ్యాప్తంగా వినూత్న శైలిలో దూసుకెళ్తూ, సంచలనాలకు కేరాఫ్‌గా మారిన 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో పనిచేయుటకు
మండలాలు, నియోజవర్గాల వారీగా విలేకరలు కావలెను
తెలుగు భాషపై పట్టు ఉండి రాజకీయ, సామాజిక అంశాలపై రాయగల నేర్పు ఉన్న అభ్యర్థులు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి...
9493019044, 9618509859
పీపుల్స్ డైరీ

సంపుటి : 15 | Vol : 15 | సంచిక : 43 | Issue : 43
Editor : KONDAPARTHI KIRAN
CELL:9493019044
కరీంనగర్, శనివారం 14 జూన్ 2025
Karimnagar, Saturday 14 June 2025
TELANGANA & ANDHRA PRADESH
పేజీలు : 08 | వెల రూ : 4-00
Pages : 08 | Price : 4-00





# నా ఆవేదనను మాటల్లో చెప్పలేను...

## ఇది ఊహకందని పెను విషాదం

- బాధిత కుటుంబాల బాధ వర్ణించలేనిది
- ప్రధాని మోదీ తీవ్ర ఆవేదన!
- విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ప్రధానమంత్రి
- క్షతగాత్రులకు ఆస్పత్రిలో పరామర్శ

**పీపుల్స్‌డైరీ–అహ్మదాబాద్ :** అహ్మదాబాద్ నుంచి లండన్ కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం నిన్న ఘోర ప్రమాదానికి గురైన విషయం ప్రపంచం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఆ విమానం కుప్ప కూలిన ఘటన అనేక కుటుంబాలలో తీవ్ర విషాదానికి కారణమైంది. మొత్తం ఈ దారుణ ఘటనలో 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాద ఘటన పైన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్ కు వెళ్లారు. ఘటనా స్థలానికి వెళ్ళిన మోదీ అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అక్కడివారిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న తీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రమాదం నుండి బయటపడిన ప్రయాణికుడు, (మిగతా 2లో...)

## బ్లాక్ బాక్స్ దొరికింది..

- విమానం కూలిన ఘటన దర్యాప్తులో పెరుగనున్న వేగం
- ప్రమాదానికి కారణాలు తెలుసుకునే ఛాన్స్
- విచారణలో అత్యంత కీలకంగా బ్లాక్‌బాక్స్

2లో

## ఆశ్చర్యం...




- 1000 డిగ్రీల టెంపరేచర్
- చెక్కుచెదరని భగవద్గీత
- వీడియో వైరల్

2లో

# కేటీఆర్‌కు బిగిస్తున్న ఉచ్చు

## మరోసారి ఏసీబీ నోటీసులు



- ఫార్ములా ఈ-కార్ రేసులో రెండోసారి జారీ
- ఈనెల 16న విచారణకు రావాలని ఆదేశం
- నేతలకు వరుస నోటీసుతో బీఆర్ఎస్‌లో టెన్షన్

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్‌కు, ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ రెండవసారి నోటీసులు పంపింది. జూన్ 16న ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆదేశించింది. గతంలో కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అరవింద కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను విడివిడిగా ప్రశ్నించారు. మూడు నెలల పాటు విచారణలో పురోగతి లేకపోవడంతో మీడియాలో వార్తలు వచ్చాయి. అప్పటి మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ కీలక బాధ్యతలు నిర్వహించిన నేపథ్యంలో.. ఆర్థిక అవకతవకల ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో మరింత ఉత్కంఠను రేపింది. ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై విచారణలో భాగంగా, సోమవారం (జూన్ 16, 2025) ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులో (మిగతా 2లో...)

# బోయింగ్ 787 విమానాల భద్రతా తనిఖీని పెంచండి..

## ఎయిర్ ఇండియాకు డీజీసీఏ ఆదేశం



**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతా తనిఖీని పెంచాలని పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ఆదేశించింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా నిర్వహించే బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లోని పలు వ్యవస్థలను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని, టేకాఫ్ నిబంధనలను సమీక్షించాలని సూచించింది. క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, అనుబంధ వ్యవస్థల తనిఖీ, ఎలక్ట్రానిక్ ఇంజిన్ కంట్రోల్ సిస్టమ్ టెస్ట్, ఇంజిన్ ఇంధనంతో నడిచే యాక్చుయేటర్–ఆపరేషనల్ టెస్ట్, ఆయిల్ సిస్టమ్ తనిఖీలను చేపట్టాలని డీజీసీఏ శుక్రవారం (మిగతా 2లో...)

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు..

థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

2లో

# కట్ట ఖతం..!

## కబ్జాకు గురవుతున్న ఆదర్శ కాల్వ కట్ట



2వ పేజీలో..

- గుర్తించలేకపోతున్న అధికారులు
- నామ మాత్రపు తనిఖీలతో ఆఫీసర్ల సరి...
- కట్ట వెడల్పు అధికారులకు తెలియడం లేదా?
- ఇరువైపులా కబ్జాకు గురవుతున్న వైనం
- రైతుల ఫిర్యాదుపై అధికారుల పట్టింపు ఏది?
- పంట సాగుచేసే రైతుల్లో ఆందోళన
- ప్రభుత్వ ఆస్తులను కాపాడేవారే లేరా...?

# భారత్‌కు ఊహించని షాక్..

- పాకిస్థాన్‌కు చైనా అత్యాధునిక ఫైటర్లు
- "జే-35 స్టీల్త్" కొనుగోలుకు పాకిస్థాన్ గ్రీన్ సిగ్నల్
- ఇరుదేశాల మధ్య ఆవిష్కృతం కానున్న బిగ్ డీల్
- అలర్టవుతున్న భారత్

2వ పేజీలో..



# నా ఆవేదనను మాటల్లో చెప్పలేను..

(మొదటి పేజీ తరువాయి)

మెడికోలతో మాట్లాడిన మోదీ అక్కడినుండి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్న మోదీ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు అయిన విశ్వాస్ కుమార్ ను పరామర్శించారు. గాయపడిన ఇద్దరు మెడికోలతోనూ, మోదీ మాట్లాడి అందరికీ ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి హర్ష్ సంఘవి ఉన్నారు. ఆప్తులను కోల్పోయిన బాధ అర్థం చేసుకోగలనన్న మోదీ ఆ తర్వాత భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఈ అత్యంత భయానకమైన దుర్ఘటన పైన స్పందించారు. ఇది ఊహించని విషాదమని బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. తమ ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ ఆవేదనను తన మాటల్లో చెప్పలేనని ఆయన అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచన అంతా బాధిత కుటుంబాల గురించేనని



వెల్లడించారు.

**ఎయిర్పోర్ట్ లోనే మోదీ సమీక్ష..**
**దర్యాప్తు ప్రారంభించిన ఏఏఐబీ**

ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం ప్రధాని మోదీ అహ్మదాబాద్ ఎయిర్పోర్ట్ లోనే ఘటన పైన సమీక్ష నిర్వహించారు. ఇదిలా ఉంటే అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనపై, విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో – ఏఏఐబీ దర్యాప్తు ప్రారంభించినట్టు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రొటోకాల్స్ ప్రకారం ఈ దర్యాప్తు జరుగుతుందని చెప్పారు.

## ఆశ్చర్యం...

- 1000 డిగ్రీల టెంపరేచర్
- చెక్కుచెదరని భగవద్గీత
- వీడియో వైరల్



గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం కుప్పకూలిపోయిన ఘటన యావత్ భారత్ నే కాకుండా ప్రపంచ దేశాలను షాక్‌కు గురిచేసిన విషయం తెలిసిందే. ఎయిరిండియా విమానం 625 అడుగుల ఎత్తులోంచి ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో 265 మంది అగ్నికి ఆహుతి అయి మృతుల శరీర భాగాలు మొత్తం ముద్దగా మారాయి. గుర్తుపట్ట లేనంతగా మృత దేహాలు కాలిపోయాయి. అయితే ఈ మంటల్లో భగవద్గీత పుస్తకం చెక్కు చెదరకుండా ఉండటం గమనార్హం. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. వీడియో చూసిన నెటిజెన్లు ఇదో అద్భుతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రమాద ఘటనలో దాదాపు 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు ఎగిసిపడ్డాయని ఓ అధికారి తెలిపారు. ఆ ప్రాంతంలో వ్యాపించిన మంటల కారణంగా పక్షులు, కుక్కలు కూడా అగ్నికి ఆహుతి అయినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఉష్ణోగ్రతలో ఆ పుస్తకం ఎలా చెక్కుచెదరకుండా ఉందనేది ఆసక్తికి గురిచేస్తోంది.

# బ్లాక్ బాక్స్ దొరికింది..

- విమానం కూలిన ఘటన దర్యాప్తులో పెరుగనున్న వేగం
- ప్రమాదానికి కారణాలు తెలుసుకునే ఛాన్స్
- విచారణలో అత్యంత కీలకంగా బ్లాక్‌బాక్స్

పీపుల్స్‌డైరీ–అహ్మదాబాద్ : అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన దర్యాప్తులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సంఘటనా స్థలంలోనే కీలకమైన బ్లాక్ బాక్స్ లభించింది. ఈ బ్లాక్ బాక్స్‌ను విశ్లేషిస్తే.. అసలు ప్రమాదానికి కారణం ఏంటి అనేది తేలిపోనుంది. ఈ నేపథ్యంలోనే ఇది దర్యాప్తులో అత్యంత కీలకంగా మారనుంది. టేకాఫ్ అయిన వెంటనే ఈ ఎయిరిండియా విమానం కుప్పకూలడానికి వెనక ఉన్న కారణం ఏంటి అనేది ఈ బ్లాక్ బాక్స్ విశ్లేసిస్తే తెలుస్తుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన బోయింగ్ 787 విమానం.. గాల్లోకి ఎగిరిన కొన్ని క్షణాల్లోనే నివాస సముదాయాలపై కుప్పకూలి భారీ ప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలపై అనేక వాదనలు వినిపిస్తున్నాయి. ఎయిర్‌లైన్స్ నిర్వహణ లోపం అని కొందరు.. విమానంలో తలెత్తిన టెక్నికల్ సమస్య అని మరికొందరు, మానవ తప్పిదమని ఇంకొందరు.. ఇలా రకరకాల కారణాలు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు కారణం ఏంటి అనేది ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఈ విమాన ప్రమాదాన్ని నిపుణులు కూలంకషంగా పరిశీలిస్తున్నారు. అయితే విమానంలో అతి ముఖ్యమైన బ్లాక్ బాక్స్ నిన్నటి నుంచి దొరక్కపోవడం తీవ్ర ఆందోళనకు గురి చేయగా.. తాజాగా అది దొరికింది. సంఘటనా స్థలంలోనే బ్లాక్ బాక్స్ దొరికినట్లు పోలీసులు వెల్లడించారని మీడియా వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఇక ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఈ బ్లాక్ బాక్స్ కీలకం కానుంది. దొరికిన ఈ బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని సేకరించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. ఆ బ్లాక్ బాక్స్‌లో రికార్డ్ అయిన సమాచారం ఆధారంగా అసలు విమానం ఎందుకు కూలిపోయింది అనే విషయాలు తెలియనున్నాయి. ప్రమాదానికి కచ్చితమైన కారణమేంటన్నది కనుక్కోవడంలో విమానంలోని బ్లాక్ బాక్స్ కీలక పాత్ర పోషిస్తుంది. విమానం టేకాఫ్ కావడంలో తలెత్తిన ఇబ్బంది, టేకాఫ్ అయిన తర్వాత వెంటనే ఎమర్జెన్సీ కాల్ ఇవ్వడం, విమానంలో అంతకుముందే టెక్నికల్ సమస్య ఉన్నట్లు ఓ ప్రయాణికుడు వీడియో పోస్ట్ చేయడంతో అసలు ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా లేక ఇంజిన్ పనిచేయకపోవడమా లేదా మానవ తప్పిదమా, ఇంకేమైనా కారణాలున్నాయా అనేది తెలుసుకోవడంలో ఈ బ్లాక్ బాక్స్ ఇచ్చే సమాచారమే కీలకం కానుంది. విమానంలో జరిగే ప్రతీ విషయం ఈ బ్లాక్ బాక్స్‌లో రికార్డ్ అవుతుంది. అందుకే అలాంటి బ్లాక్ బాక్స్‌ను విశ్లేషించి అది ఇచ్చే సమాచారం ఆధారంగానే అసలు ఏం జరిగింది అనేది తెలుసుకునే అవకాశం ఉంటుంది.






# కేటీఆర్‌కు బిగిస్తున్న ఉచ్చు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ అంతర్జాతీయ ఈవెంట్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకమైన అవినీతి ఆరోపణల దర్యాప్తు అంశంగా మారింది. ఈ నోటీసుతో ఫార్ములా ఈ రేసు చుట్టూ అలుముకున్న వివాదాలు మరోసారి తెరపైకి వచ్చాయి, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

ఫార్ములా ఈ రేసు అనేది పూర్తిగా ఎలక్ట్రిక్ కార్లతో నిర్వహించే ఒక అంతర్జాతీయ మోటార్‌స్పోర్ట్ ఈవెంట్. హైదరాబాద్‌లో ఈ రేసు నిర్వహించడం ద్వారా నగరం అంతర్జాతీయ పటంలో ఒక ప్రముఖ కేంద్రంగా గుర్తింపు పొందుతుందని, పర్యాటకాభివృద్ధి జరుగుతుందని గత ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత హైదరాబాద్‌లో నిర్వహించిన అతిపెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో ఇది ఒకటి. 2023 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ తీరాన ఉన్న లుంబిని పార్క్ చుట్టూ తాత్కాలిక ట్రాక్‌ను ఏర్పాటు చేసి ఈ రేసును అట్టహాసంగా నిర్వహించారు. అయితే.. ఈ రేసు నిర్వహణపై ప్రారంభం నుంచీ అనేక ఆర్థిక అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తాయి. భారీ ఎత్తున నిధులు ఖర్చు చేయడం, నిధుల కేటాయింపులో పారదర్శకత లేకపోవడం, రేసు నిర్వహణకు సంబంధించిన టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని పలు రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు విమర్శించాయి. ముఖ్యంగా.. రేసు ట్రాక్ నిర్మాణానికి, నిర్వహణకు భారీగా ఖర్చు చేసినట్లు, ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలలో అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. హుస్సేన్‌సాగర్ పర్యావరణానికి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ రేసు వల్ల కలిగిన అసౌకర్యంపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ఆరోపణలపై లోతైన దర్యాప్తునకు ఆదేశించింది. ఇందులో భాగంగానే, ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ విచారణ చేపట్టింది. అప్పటి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా, ఈ రేసు నిర్వహణలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారు. ఈవెంట్ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, నిధుల విడుదల, ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు వంటి అంశాలపై ఆయనకు పూర్తి అవగాహన ఉందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు.

ఈ కేసులో ఏ1గా ఉన్న కేటీఆర్, ఏ2గా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఏసీబీ గతంలోనే విడివిడిగా విచారించింది. అప్పుడే వారికి మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. అయితే.. మూడు నెలలకు పైగా గడుస్తున్నా, ఎలాంటి తదుపరి విచారణ జరగలేదు. ముగ్గురినీ ఒకేసారి విచారిస్తారని ప్రచారం జరిగినా, ఈ అంశంపై అసలు స్పష్టతే లేకుండాపోయింది.

ఈ క్రమంలోనే నెలలు గడుస్తున్నా, విచారణలో మాత్రం పురోగతి కనిపించడం లేదంటూ ఇటీవల పలు మీడియా పత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో ఏసీబీ అధికారులు అప్రమత్తమై, దర్యాప్తును వేగవంతం చేసే దిశగా కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ రెండవ నోటీసు తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో.. మరింత అలజడిని సృష్టించింది. ఈ విచారణ ఫలితాలు రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని అంచనా వేస్తున్నారు. కేటీఆర్ ఈ నోటీసులపై ఎలా స్పందిస్తారు..? సోమవారం విచారణకు హాజరవుతారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# బోయింగ్ 787 విమానాల భద్రతా తనిఖీని పెంచండి..

(మొదటి పేజీ తరువాయి)




ఆదేశించింది. కాగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిన ప్రమాదంలో అందులోని ప్రయాణికులు, సిబ్బందితో సహా 241 మంది మరణించారు. ఈ నేపథ్యంలో బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787–8 విమానాల గ్రౌండింగ్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. పాత కాలం నాటి బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787 విమానాలను నిలిపివేసే విషయంలో భారత్, అమెరికా ఏజెన్సీల మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించాయి. అయితే ఎయిర్ ఇండియా విమానాల నిర్వహణ, ఆపరేటింగ్ విధానాలను కూడా లోతుగా పరిశీలించిన తర్వాతే బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787–8 విమానాల గ్రౌండింగ్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు వివరించాయి.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు..

## థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి భారత రాజధాని ఢిల్లీకి వెళుతున్న ఎయిరిండియా విమానం ఏఐ–379కి శుక్రవారం బాంబు బెదిరింపు వచ్చింది. దీని తర్వాత విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. విమానం గాలిలో ఉండగా బెదిరింపు మెయిల్ వచ్చిందని.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అధికారుల సూచన మేరకు పైలట్ విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారని ఆ ప్రకటనలో వెల్లడించారు. విమానం అండమాన్ సముద్రం చుట్టూ చక్కెర్లు కొట్టి చివరికి ఐలాండ్‌లో సురక్షితంగా ల్యాండ్ అయినట్లు తెలిపారు. ఆ సమయంలో ఎయిర్ ఇండియా విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారని ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్లైట్‌రాడార్ 24 ప్రకారం.. ఎయిరిండియా విమానం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు బయలుదేరింది. కానీ 20 నిమిషాల ప్రయాణం తర్వాత అండమాన్ సముద్రం చుట్టూ తిరుగుతూ స్థానిక సమయం ప్రకారం ఉదయం 11 గంటల 38 నిమిషాలకు తిరిగి ఫుకెట్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసింది. ప్రాథమిక తనిఖీ తర్వాత సంబంధిత ఎయిర్ ఇండియా విమానంలో ఎటువంటి బాంబు దొరకలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ వెల్లడించింది.

# కట్ట ఖతం..!

- కబ్జాకు గురవుతున్న ఆదర్శ కాల్వ కట్ట
- గుర్తించలేకపోతున్న అధికారులు
- నామ మాత్రపు తనిఖీలతో ఆఫీసర్ల సరి...
- కట్ట వెడల్పు అధికారులకు తెలియడం లేదా?
- ఇరువైపులా కబ్జాకు గురవుతున్న వైనం
- రైతుల ఫిర్యాదుపై అధికారుల పట్టింపు ఏది?
- పంట సాగుచేసే రైతుల్లో ఆందోళన
- ప్రభుత్వ ఆస్తులను కాపాడేవారే లేరా...?

**పీపుల్స్‌డైరీ–వేములపల్లి :** భూ కబ్జాదారులు కాల్వ కట్టలను సైతం వదిలిపెట్టడం లేదు. రహదారి వెంబడి ఉన్న భూమి కోట్లలో విలువ చేస్తుండడంతో కబ్జాదారులు ప్రభుత్వ భూములపై కన్నేస్తున్నారు. పచ్చారుగడ్డ గ్రామ శివారు వేములపల్లి రెవెన్యూ పరిధిలో ఆదర్శ కాలువ వెళ్తోంది. ఈ కాల్వ కింద కొన్ని వందల ఎకరాల భూమిని రైతులు సాగు చేస్తుంటారు. ఆదర్శ కాలువకు ఇరువైపులా ఉన్న కొందరు రైతులు కాలువ కట్టను తవ్వి కబ్జా చేస్తున్నారు. రహదారి వెంబడి కాలువ సుమారు 1000 మీటర్ల పొడవు ఉంటుంది. అయితే ఆ భూముల విలువ అనూహ్యంగా పెరగుతుండడంతో దీనికి ఇరువైపులా కట్టను కబ్జాదారులు కబ్జా చేస్తున్నారు. కొంతమంది ఫిర్యాదు చేయడంతో శుక్రవారం అధికారులు పర్యవేక్షించారు. అయితే కట్టకు కొద్ది దూరం మాత్రమే మట్టి పోసి సరి చేశారు. మిగిలిన కాలువ కట్టను సరి చేయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ అధికారులకు కాలువ పొడవు, వెడల్పు, విస్తీర్ణం తెలియదా అని పంట సాగు చేసే రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆదర్శ కాలువ కట్ట ఇరువైపులా కబ్జాకు గురవుతున్నా కానీ అధికారులు కొద్ది దూరం మాత్రమే కట్టబోసి వెళ్లిపోవడంతో... అధికారులకు ముడుపులు అందాయని రైతులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.




**వందల ఎకరాల్లో పంట సాగు**

రాబోయే వానాకాలం సీజన్లో వరి సాగు చేయడం కొరకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దూక్కి దున్ని సిద్ధంగా ఉన్నారు. వర్షాలు పడి సాగర్ కాలువ నీళ్లు వదిలితే ఈ ఆదర్శ కాలువ కింద కొన్ని వందల ఎకరాల్లో పంట సాగు అవుతుంది. నీళ్లు వదిలినప్పుడు కట్ట సన్నగా ఉన్న ప్రదేశంలో తెగి ఎక్కడ తమ పంటకు నష్టం వాటిల్లుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నామ మాత్రపు తనిఖీలు చేసి వెళ్లిపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శ కాలువ కట్ట ఇరువైపుల కబ్జాకు గురవుతుండడంతో రైతులు ఫిర్యాదు చేశారని ఐడిబిఐ అధికారులు తెలిపారు. కానీ తనిఖీ చేసిన అధికారులు మాత్రం కాలువ, వెడల్పు, పొడవు విస్తీర్ణం ఏవి గుర్తించకుండానే నామమాత్రపు తనిఖీలు చేసి కొద్ది దూరం కట్టను పోసి వెళ్లిపోయారు. అధికారులు కాలువ ఎంత విస్తీర్ణంలో ఉందో గుర్తించక లేకపోవడం ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి కాలువ కట్టను నిర్మించాలని రైతులు వేడుకుంటున్నారు.

# భారత్‌కు ఊహించని షాక్..

- పాకిస్థాన్‌కు చైనా అత్యాధునిక ఫైటర్లు
- "జే-35 స్టీల్త్" కొనుగోలుకు పాకిస్థాన్ గ్రీన్ సిగ్నల్
- ఇరుదేశాల మధ్య ఆవిష్కృతం కానున్న బిగ్ డీల్
- అలర్టవుతున్న భారత్

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : భారత్ కు ప్రధాన శత్రు దేశాలు పాకిస్థాన్, చైనా. ఇరు దేశాలూ భారత్ తో సరిహద్దును పంచుకుంటాయి. ఇటీవల కేరళ తీరం సమీపంలోని అరేబియా సముద్రంలో చైనాకు చెందిన ఓ సరకు రవాణా నౌక అగ్ని ప్రమాదంలో చిక్కుకుంటే భారత నేవీ సిబ్బంది ప్రాణాలకు తెగించి 14 మంది చైనా దేశస్థులను కాపాడింది. కానీ చైనా మాత్రం మన శత్రువు పాకిస్థాన్ కు అండదండగా నిలుస్తూ ప్రతిసారీ తన వక్ర బుద్ధిని చాటుతోంది. ఇప్పటికే పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రతిదాడికి దిగిన పాకిస్థాన్.. చైనా, టర్కీ దేశాలు అందించిన డ్రోన్లు, క్షిపణులతో భారత్ పై విరుచుకుపడింది. కానీ రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ తో పాక్ డ్రోన్లను ధ్వంసం చేసింది భారత్. దాదాపు 600లకు పైగా డ్రోన్ లను నేలమట్టం చేసింది భారత ఆర్మీ. ఈ క్రమంలో తాజాగా భారత్ కు బిగ్ షాక్ తగిలినట్లుగా భావించవచ్చు. ఎందుకంటే చైనా.. పాకిస్థాన్ కు భారీ ఆయుధాలను ఆఫర్ చేసింది. అత్యాధునిక జే–35 స్టీల్త్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసేందుకు పాకిస్థాన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని పాక్ అధికారులు స్వయంగా ప్రకటించారు. త్వరలో ఇరు దేశాల మధ్య బిగ్ డీల్ ఆవిష్కృతం కానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ నుంచి తెచ్చుకున్న డబ్బును ఈ ఆయుధాల కొనుగోలుకు పాకిస్థాన్ వినియోగించేందుకు సిద్ధమైనట్లు నిఘా వర్గాలు స్పష్టం చేశాయి. చైనా నుంచి పాక్ కొనుగోలు చేయనున్న ఆయుధాల్లో ప్రధానంగా 40 5వ జనరేషన్ షెన్ యాంగ్ జే–35 ఫైటర్ జెట్స్, షాక్సీ కేజే- 500 ఎర్లీ వార్నింగ్ ఎయిర్ క్రాఫ్ట్స్, సర్ ఫేస్ టూ ఎయిర్ మిసైల్ సిస్టెమ్స్, హెచ్ క్యూ–19 ఎయిర్ డిఫెన్స్ సిస్టెమ్.. లాంటి అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయి. దీంతో భారత్ అలెర్ట్ అయింది. పాకిస్థాన్ వైఖరిని నిశితంగా గమనిస్తోంది. ప్రస్తుతం చైనా వద్ద ఉన్న అత్యాధునిక యుద్ధ విమానాల్లో జే–35 ఫైటర్ జెట్స్ ఒకటి. వీటిని పాక్ కు అందిస్తుండటంపై భారత్ అలెర్ట్ అయింది. మరోవైపు పాకిస్థాన్ నుంచి 40 జేఎఫ్–17 ఫైటర్ జెట్స్ ను కొనుగోలు చేసేందుకు అజర్ బైజాన్ ఒప్పందం చేసుకుంది. వీటి విలువ 4.6 బిలియన్ డాలర్లు ఉంటుందని సమాచారం.



## ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలి



**ఆత్మకూరు, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలని అఖిల భారత హనుమాన్ ప్రచారకులు గాదెపాక రాములు స్వామి అన్నారు. ప్రపంచ శాంతి, భారతదేశంలో ఉగ్రవాద నిర్మూలన నినాదంతో అఖిల భారత హనుమాన్ ప్రచారకులు, ఉపాసకులు ఉత్తమ పూజారి అవార్డు గ్రహీత గాదెపాక రాములు స్వామి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 108 శైవ 108 వైష్ణవాలయాలను దర్శించుకుం టున్నారు. ఈ క్రమంలో గురువారం మండల కేంద్రంలోని శివాలయం శ్రీ వేణు గోపాలస్వామి ఆలయం ను దర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే హిందూ ధర్మం గొప్పదని అన్నారు. భారత దేశంలో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్న దని అన్నారు. హిందూ ధర్మం కొరకు తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.

# బల్దియా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పేయి..

## కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియచేసిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది

**మట్టెవాడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** బల్దియా నూతన కమిషనర్ గా చాహత్ బాజ్ పయ్ శుక్రవారం ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని, కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసులపై అవగాహన ఉందని స్పష్టంచేసిన కమిషనర్ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడంతో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం, భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీపిఎస్ అనుసంధాన, తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. అనంతరం బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది కమిషనర్ కు పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్)రాజేశ్వర్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ఈ, సిటీ ప్లానర్లు శ్రీనివాస్, రవీందర్ రాడేకర్, పిఆర్ఓ ఆయుబ్ అలీ, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, ఈఈలు డిఈలు, ఆర్ఓలు, ఆర్ఐలు తదితరులు ఉన్నారు.



## కిసాన్ సమ్మాన్ పెట్టుబడి సాయాన్ని పెంచాలి



**చిట్యాల, జూన్ 13(పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని రెట్టింపు చేసి రైతుల అకౌంట్లో జమ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లా డుతూ రైతులకు సంవత్సరానికి 6 వేల రూపాయలను మూడు విడతల్లో 2 వేల చొప్పున అందిస్తుందని ఈ అమౌంట్ రైతుల పెట్టుబడికి ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి 12 వేలు ఇవ్వాలన్నారు. 20వ విడత పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారని వెంటనే నగదును కేంద్రం జమ చేయాలని కోరారు.

## రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్



**గణపురం, జున్ 13 (పీపుల్స్ డైరీ):** భూ సమస్యలు పరిష్కరించడానికి భూ భారతి తీసుకొచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో నిర్వహించిన "భూ భారతి– రెవెన్యూ సదస్సు" ను జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. అనంతరం రెవెన్యూ శాఖ అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం ద్వారా ప్రజలకు భూ సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించి రిజిస్టర్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ వాహనాలు నడిపితే ఛార్జిషీట్ ఫైల్ చేస్తాం!

### వరంగల్ ట్రాఫిక్ సిఐ కె.రామకృష్ణ



**మట్టెవాడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 09 మంది మైనర్ డ్రైవ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువైనల్ కోర్టులో చార్జిషీట్స్ ఫైల్ చేయగా అట్టి 09 మంది మైనర్ బాలురను జువైనల్ మేజిస్ట్రేట్ ఒక రోజు బాలల అబ్జర్వేషన్ హోమ్‌కి పంపిం చినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఇకపై వాహనాలు నడిపే మైనర్లను పట్టుకొని ఛార్జ్ షీట్ ఫైల్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అలాగే లైసెన్సు లేకుండా వాహనాలు నడిపిన 9 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం రూ.3,900/- జరిమాన విధించినట్లు సిఐ తెలిపారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 28 మందిని కోర్టులో హాజరు పరచగా వారికి రూ.37,700/- జరిమానా విధించినట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**వేములపల్లి, జూన్ 13 పీపుల్స్ డైరీ) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా పిహెచ్సి సిబ్బంది అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఓ పి.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని పీఎస్సీ కేంద్రాన్ని విజిట్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పిఎస్సి కేంద్రాలలో గర్భిణీలు ప్రసూతి చేయించుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేస రవి, ప్రోగ్రాం డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ అరుంధతి పిఎస్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**మట్టెవాడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల)ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను %శ్రీ%కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐఎన్.సి నుండి రాజేష్, టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏఐఎంఐఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం



**గణపురం, జూన్ 13 (పీపుల్స్ డైరీ):** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి ఆధ్వర్యంలో అర్చకులు వేణు గోపాలాచార్యుల వేదశ్రోస్తచరణతో విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఊరుగొండ ఉప్పలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో చేరిన పిల్లలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాలు దిద్దించారు. ఉచితంగా సకల సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలు చేరి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఈఓ ఉప్పలయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మఆదర్శ పాఠశాల ఛైర్మన్ దుడపాక రజిత, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దేసు సతీష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్లు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**వేములపల్లి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** రెండు ట్రాక్టర్లు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం వేములపల్లి మండలంలో ని మొల్కపట్నం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రావుల పెంట నుండి మిర్యాలగూడ వైపు ఇసుకలోడుతో అతివేగంగా వెళుతున్న ట్రాక్టర్, కారును తప్పించబోయి మిర్యాలగూడ నుంచి రావులపెంట వైపు ఇసుకను అన్లోడ్ చేసి వెళుతున్న ట్రాక్టర్ ను ప్రక్కనుంచి మొల్కపట్నం గ్రామ శివారు వద్ద ఢీ కొట్టింది. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ పల్టీ కొట్టగా ట్రాక్టర్ డ్రైవర్ చంటి కి తీవ్ర గాయాలయ్యాయి. మరొక ట్రాక్టర్ డ్రైవర్ తృటిలో తప్పించుకున్నారు. రెండు ట్రాక్టర్లు రావులపెంట గ్రామానికి చెందినవే.స్థానికులు 108 సహాయంతో తీవ్ర గాయాలైన చంటిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. సుమారు గంటకు పైగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**చిట్యాల, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని గుంట భూమి కూడా లేని పేదల పేర్లు తొలగించి భూస్వాముల పేరు ఎంపిక చేయడం సరైంది కాదు అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం అని గొప్పలు చెప్పి కార్యకర్తలకు కార్యకర్తల కుటుంబ సంబంధితులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా న్యాయ విచారణ చేసి అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని లేని యెడల దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. నిరుపేదల పక్షాన పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, యూత్ మండల అధ్యక్షులు నవీన్ మండల ప్రధాన కార్యదర్శులు ఎరుగొండ రాజేందర్ మడికొండ రవీందర్ రావు జిల్లా మండల నాయకులు దామెర రాజు వీరస్వామి పెరుమాండ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్న ఎస్పీఆర్ ట్రస్ట్


**కుత్బుల్లాపూర్, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ఎస్పిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 11 ఏళ్లుగా ఉచిత శిక్షణ శిబిరం,వివిధ కోర్సులపై శిక్షణ ఏర్పాటుచేసిన ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్,చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి. వేసవి కాలం సెలవుల్లో భాగంగా విద్యా ర్థుల సమయం వృధా కాకుండా వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతి సంవత్సరం వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహి స్తుంది. ఈ సంవత్సరం గాజులరామారం లోని,ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ 11వ సంవత్సరం ఉచిత శిక్షణ శిబిరానికి వేదిక అయింది.ఇందులో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,అబాకస్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్,చేతి వ్రాత,కంప్యూటర్, కర్ర సాము లపై 120 మంది విద్యార్థులకు,ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,వివిధ కోర్సులపై నైపుణ్యం కలిగిన వారిచే,ప్రతిరోజు ఉచితంగా శిక్షణనిస్తూ,విద్యార్థులకు చదువుతోపాటు ఇతర నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నరూ. గాజుల రామారం ఎస్పీ ఆర్ గ్లోబల్ స్కూల్లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 1న వివిధ కోర్సులపై,ప్రతీ సంవత్సరం మాదిరిగానే,ఈ సంవత్సరం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు.



# కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ

### మంత్రి సీతక్క కృషితో నెరవేరిన పేదల కల

**ఏటూరునాగారం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** మంత్రి సీతక్క 5000 ఇండ్లతో పాటు మరో వెయ్యి ఇండ్లను నియోజకవర్గానికి మంజూరు చేసిందని, కాంగ్రెస్ పార్టీ పేదల కోసం బీదల కోసం బడుగు జనం కోసం పల్లె ప్రజల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ గత పదేండ్లుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండి నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు ఇచ్చారో తెలపాలి. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రజా పాలన లక్ష్యం. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి జెడ్పి చైర్మన్‌గా పరిపాలించిన ప్పుడు కాల్వపెల్లిలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని సోషల్ మీడియాలో మాట్లాడే ముందు పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ములుగు నియోజకవ ర్గానికి సంవత్సరానికి ఎన్ని ఇండ్లు తెచ్చినమని ఒక్కసారి ఆలోచించాలని, అదేవిధంగా మీరు జడ్పీ చైర్మన్గా ఉన్నప్పుడు మేడారంలో వరదలు వచ్చి కాల్వపెల్లి గ్రామం లో వరదలు వచ్చినప్పుడు మరి మీరు ఎంతమందికి ఇండ్లు ఇప్పించిందని, అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు పేదోడి కల అని నియోజకవర్గానికి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను మంజూరు చేయించిన ఘనత సీతక్కకి దక్కిందని అన్నారు. అదేవిధంగా మరో 1000 ఇండ్లను నియోజకవర్గానికి పొంగులేటి శ్రీనివాస్ ఇస్తున్నారని సభలో సమావేశాల్లో తెలిపారు. అర్హులైన వారికి ఇండ్లు రాని యెడల మంత్రి సీతక్క ఎంపీడీవో ఆఫీస్ లో గాని, కలెక్టర్ ఆఫీస్ లో గాని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గాని అప్లికేషన్ ఇస్తే నిజమైన అర్హులను గుర్తించి ఇల్లు ఇస్తామని సభాముఖంగా సమావే శాలలో తెలిపారు. కానీ కొంతమంది టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకులు, ఇదే పనిగా పెట్టుకుని ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు జరిగినాయనీ లేనిపోని అబండాలు కాంగ్రెస్ పార్టీ మీద మోపి బదనం చేసే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ప్రజలు టిఆర్ఎస్ వాళ్ళను నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎందుకంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు ఒప్పుకున్న హామీలు ఏవి కూడా నెరవేర్చలేదని తెలియజేసినారు. ప్రజలందరూ వీటన్నిటిని నమ్మకూడదని ప్రజలకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,మాజి సర్పంచ్ చేల వినయ్, మాజీ ఉపసర్పంచ్ కర్ల అరుణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, పిఏసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరణ్,పడిదాల హన్మంత్,కొండాయి రమేష్,సునార్కని శ్రీనివాస్, అతకూరి సత్యం,తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులేమో రెండంతస్థులకు....
# నిర్మించేదేమో బహుళ అంతస్థులు




**ఇదేమిటని ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు - అధికారులకు....నిర్మాణదారులకు ఏమైన "మ్యాచ్‌ఫిక్సింగ్" జరిగిందా?**

**పటాన్‌చేరు, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. జీప్లస్ టుకు అనుమతులు తీసుకుని సెల్లర్లు తవ్వి ఏకంగా ఐదు, ఆరు అంతస్తుల్లో భవనలు దానికి తోడుగా సెల్లార్లు వేసి కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంతో ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోనీ ముత్తంగిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అంతస్తుల్లో భవన నిర్మాణాలు చేపడుతున్నారు.ఓ వైపు ఆక్రమనిర్మాణాలపై ఉన్నతాధికారులు కొరడా ఝులిపిస్తుంటే మున్సిపల్ అధికారుల తీరుతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

- పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్న స్థానికులు
- మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి
- ఆ మిగులు ఎవరి ఖాతాల్లోకి వెళ్తుందో..?!
- ముత్తంగిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లు
- ముత్తంగి సర్కిల్‌లో నిర్మిస్తున్న భవనాలు





### మున్సిపల్ ఆదాయానికి గండి

ముత్తంగి సర్కిల్ చిట్కాలు కు వెళ్ళేదారిలో ఎప్పుడూ చూసిన రద్దీగా ఉండే ప్రాంతం.దీంతో అక్కడ స్థలాలున్న యజమానులు వ్యాపారా కార్యకలాపాలు చేసుకునేందుకు బహుళ అంతస్తుల తో పాటు సెల్లార్ మరియు కమార్సియర్ బిల్డింగ్ లు నిర్మాణాలు చేపడుతున్నారు.సంబంధిత అధికారులు ముడుపులు ముట్టజెప్పడంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మున్సిపల్ పరిధిలో జీప్లస్ టూ వరకే అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుంది.అంతకు మించి అంతస్తులు నిర్మించాలంటే హెచ్ఎండీఏ అనుమతులు తప్పనిసరి.కానీ కొందరు యజమానులు సెల్లార్లు తవ్వి మూడు నుంచి ఆరు అంతస్తుల వరకు నిర్మించి టూలెట్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.బహుల అంతస్తులు నిర్మించిన యజమానులు సెల్లార్లలోనూ వ్యాపార కార్యకలపాలు నిర్వహించుకునేందుకు అద్దెకు ఇస్తున్నారు. ఇందుకు మున్సిపాలిటీ ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.వారు మాత్రం సెల్లార్ను పార్కింగ్గా చూపుతూ మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి స్థానికులు కోరుతున్నారు.



## మనబడి విద్యార్థులకు అక్షరాభ్యాసం



**కుత్బుళ్లపూర్, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివకుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను స్టూడెంట్స్ కూర్చోడానికి కార్పేట్ స్థాయి బెంచులు, ప్రైవేట్ పాఠశాలలకు,ఏ మాత్రం తక్కువ కాకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అదే విధంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రయ్య, నాగవాణి, రాఘవేంద్ర రెడ్డి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులుకు,త్రాగు నీటి గురించి మినరల్ వాటర్ ప్లాంట్, బోర్ వెల్, స్కూల్ షెడ్ గురించి, పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్,ఈ మౌలిక సదుపా యాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డికి కరస్పాండెంట్‌కి వినతి పత్రం ఇచ్చారు. తక్షణమే స్పందించి సంబంధించిన అధికారులతో మాట్లాడి,సాధ్యమైనంత తొందరలో తక్షణమే అమలు చేయాలి అని ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా చేతుల మీదుగా చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం,డివిజన్ అధ్యక్షులు గణేష్,లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి,హర్షద్,ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి,వెంకటేష్, శ్యామ్ సుందర్,సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి,భాగ్య,లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.

## బీసీలను చైతన్యం చేయాలంటే గ్రామస్థాయిలో మహిళా కమిటీలు ముఖ్యం

**రంగారెడ్డి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** గ్రామస్థాయిలో బీసీలను చైతన్యం చేయాలంటే ముందుగా గ్రామస్థాయిలో మహిళా కమిటీలు ముఖ్యం అని అన్నారు జాతీయ బిసి సేన అధ్యక్షులు బర్క కృష్ణ..బీసీ సేన మహిళా గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి మీడియా కు తెలిపారు.ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా నందిగామ మండల అధ్యక్షురాలు గంగిశెట్టి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా నాగుల గౌతమి,ఉపాధ్యక్షులుగా వడ్ల నిర్మలమ్మ,ప్రధాన కార్యదర్శిగా సరిత ముదిరాజ్,కార్యదర్శిగా మేదరి భాగ్యల క్ష్మి,కోశాధికారిగా కమ్మరి సంగీత లను ఎన్నుకొని నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, బీసీలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజ సేవలో ముందుండాలని రాజకీయ రంగంలో కూడా ప్రతి ఒక్కరు చైతన్య వంతులై బీసీల హక్కుల కొరకు పోరాడాల ని పిలుపునిచ్చారు గ్రామస్థాయి నుంచి బీసీలు కులాలకు అతీతంగా ఐక్యత చాటాలని అప్పుడే హక్కుల సాధన సాధ్యమవు తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప నియోజకవర్గ మహిళా కమిటీ అధ్యక్షురాలు భాష వరలక్ష్మి,అసెంబ్లీ కార్యదర్శి శారద నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్

**జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ వెల్లడి**



ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్,మండల అధ్యక్షురాలు జక్కుల జలజ,ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్,జిల్లేడు చౌదర్ గూడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్,మున్సిపల్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబాబాద్, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుందని జిల్లా యువ జన క్రీడల అధికారి జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. 2025-26 విద్యా సంవత్సరంకు గాను నాలుగవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈనెల 16 నుంచి 19 వరకు మండల స్థాయి, 23 నుంచి 26 వరకు జిల్లా స్థాయి, జూలై 1 నుంచి 5 వరకు రాష్ట్ర స్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని చెప్పారు. హకీంపేటలో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, కరీంనగర్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు, ఆదిలాబాద్లో 20 సీట్లు బాలికలకు, 20 సీట్లు బాలురకు ఉండగా మొత్తం 120 సీట్ల భర్తీకి ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. తేదీ.01-09-2016 నుంచి తేది. 30-08-2017 మధ్య జన్మించి 8 నుంచి 9 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు డీవైఎస్వో జ్యోతి(94406 30681)ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసిన పీసరి కృష్ణారెడ్డి



**దుండిగల్, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** బౌరంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు, పుస్తకాలు, యూనిఫామ్ ఉపాధ్యాయులతో కలిసి మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ బాలలతో కలిసి అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి,మోడీగారి శ్రీధర్,క్రాంతి, శ్రావణి,శిల్ప,జలేశ్వర్ అంగన్వాడీ టీచర్ డి లలితబాయి పాల్గొన్నారు. బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఈరోజు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నత స్థాయి ఉపాధ్యాయులు, పుస్తకాలు, బట్టలు,మధ్యాహ్న భోజనం, ఎన్నో సమాకూర్చిన ఏ విషయం లోనైనా ఏవైనా తక్కువ ఐతే స్థానిక ప్రజాప్రతినిధుల, నాయకుల సహకారంతో కొదువ లేకుండా అన్నీ చూసుకుంటున్న ఉపాధ్యాయులు కావున మీరంతా ఈ పాఠశాలకు దేశానికి ఎంతో గొప్ప పేరు తీసుక రావాలని ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నానన్నారు.

## మండలానికి మరిన్ని, ఇందిరమ్మ ఇండ్లు కావాలి...



**అవసరరార్దులు వేలల్లో ఉంటే వందల్లో ఇండ్లు మంజూరు**

**నిరాశలో అధిక శాతం ప్రజలు - ఈ నిరాశే ప్రభుత్వానికి వ్యతిరేకతగా మారే అవకాశం**

**చిట్యాల, జూన్ 13(పీపుల్స్ డైరీ) :** తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు లేని వారికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పథకమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఈ పథకం ద్వారా పేదలు తమ సొంతింటి కలను నిజం చేసుకునేందుకు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకం. ఈ పథకంలో పేదలకు మంచి ఇల్లు సొంతమవుతుంది ఇలాంటి పథకాన్ని పేదలు తప్పక ఉపయోగించుకోవాలని ఎలాంటి సాధక బాధకాలు ఉన్నా కూడా సొంత ఇల్లు ఉంటే దాన్ని మించిన ఆనందం మరొకటి లేదనిపిస్తుందని ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు తెలుపుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఒక ప్లాన్ ప్రకారం అమలు చేయాలనుకుంటుంది. ఈ పథకంలో ఇండ్లు పొందా లనుకునే వారు దరఖాస్తు చేయగా సంబంధిత అధికారులు పరిశీలించి ఇండ్లను మంజూరు చేస్తారు. మండలంలో ఈ మధ్యకాలంలో ఇందిరమ్మ అర్హుల జాబితా ప్రకారం గ్రామానికి మంజూరైన ఇండ్ల మంజూరు పత్రాలను ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు అందజేశారు. అయితే దీనిలో ప్రతి గ్రామంలో కొంతమందికి మాత్రమే ఇండ్లు వచ్చి ఇంకా అధిక సంఖ్యలో ఉన్న అర్హులకు ఇండ్లు రాకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వంపై కొంత అసహనం మొదలవుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద మండలంగా ఉన్న చిట్యాల మండలానికి కేవలం 326 ఇండ్లు మాత్రమే మంజూరు కావడం అర్హుల సంఖ్య అధికంగా ఉండడంతో ఇంకా అనేకమంది ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులు నిరాశకు గురవుతున్నారు. మిగిలిన అర్హులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రభుత్వం చెబుతున్న కూడా నిరుపేదలైన అర్హులు మొదటి విడతలోనే ఇండ్లు కావాలని రావాలని కోరుతున్నారు. నియోజకవర్గం లోని ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుం డా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నట్లయితే అధికారులు పరిశీలించి నేరుగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రభుత్వం బాహాటంగా చెబుతుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం. ఒకవైపు చెబుతున్న కూడా అనర్హులకు ఇండ్లు వచ్చాయని మరొక్కసారి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేయాలని మరోవైపు ప్రతిపక్షం నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేదని మరోవైపు అధికార పార్టీ ఆరోపణలు చేస్తుంది. మండలంలో ఇందిరమ్మకు అర్హులైన నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్నారు కాబట్టి మొదటి విడతలోనే మండలంలో మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తే ఇంకొంతమంది ఇందిరమ్మ లబ్ధిదారులుగా మారి తమ చిరకాల వాంఛ సొంతింటి కలను నిజం చేసుకుంటారని అర్హులైన ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులకు అండగా టిడబ్ల్యూజేఎఫ్







**హన్మకొండ,జూన్13(పీపుల్స్‌డైరీ):** తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టిడబ్ల్యుజేఎఫ్) అండగా ఉంటుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్రఅధ్యక్షు కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోనే గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలు జరిగింది. ఈ సభకు హనుమకొండ టీడబ్ల్యూ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మిగతా రెండు యూనియన్ల కన్నా మా టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు యూనియన్‌నాయకులు మా యూనియన్ బలపడు తుందని ఈర్షతోమాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు ఆ రెండు యూనియన్ల గత ప్రభుత్వానికి వంతపడితే ప్రస్తుత ప్రభుత్వానికి మరొక యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవాచేశారు. జిల్లాలోనిటిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపాతం చేస్తున్న జిల్లా నాయకులకు అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టులకు గత ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని జర్నలిస్టులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు. కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రిడేషన్ ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి స్టిక్కర్ల పేరుతో కాలాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా వెంటనే జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేసి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజే జాతీయ కార్యదర్శి ఆనందం మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వివిధ సంఘనాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చ రించారు.

**ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ తృతీయ మహాసభలు ఏకగ్రీవంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక అధ్యక్ష కార్యదర్శులుగా టీవీరాజుగౌడ్, అంతడుపుల శ్రీనివాస్**



**తెలంగాణవర్కింగ్‌జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ**

అధ్యక్షులు టీ.వీ.రాజు, కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, కోశాధికారి ఈసంపల్లి రమేష్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, సంయుక్త కార్యదర్శి మంద రాజేష్, ఈర్ల తిలక్, కార్యవర్గ సభ్యులు కొంద్రు దయాకర్, ఎల్లంకి జగపతిరావు, మారుపట్ల శంకర్, కే. ప్రవీణ్, డి. రవీందర్, ఏకు రవికుమార్, ఎం. ఎస్. రావు, సయ్యద్ అలీ, బొల్లపల్లి రాజు ఏకగ్రీవంగా నియమించారు. దీనితో పాటుగా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొక్క దయ సాగర్, పోలమారి గోపాల్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షులు గూడెల్లి నాగేందర్, కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కోశాధికారి బానోత్ దేవేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులుగా గిరెడ్డి అనిల్ రెడ్డి కార్యదర్శి దామర వెంకటేష్ కోశాధికారి గూగులోతు హుస్సేన్ నాయక్ నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రకటించారు.

## మహానగర పాలక సంస్థలో మహిళా సిబ్బందిని వేధిస్తున్న ఎ.ఎస్.ఓ, డి.ఎస్.ఓలు

**కరీమాబాద్,జూన్14(పీపుల్స్‌డైరీ) :** వరంగల్‌మహానగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తు మహిళాసిబ్బందిని,ప్రజలను వేదిస్తున్న ఎ.ఎస్.ఓ.వాసుదేవ,డి.ఎస్.ఓ.ఎనఫ్.కర్యాల యానికి వివిధ అవసరాల రీత్యా విచ్చేస్తున్న బాధితులను, కార్యాలయంలో విధులు నిర్వ హిస్తున్న మహిళా సిబ్బందిని అనుచిత వాక్యాలతో దురుసుగా ప్రవర్తిస్తు న్నారని పలువురు బాధితులు పీపుల్స్‌డైరీకి వివరించారు.వాస్తవాలనుపరిగణలోనికి తీసుకోకుండా తప్పుడు సమాచారంతో తమను తీవ్రంగా వాసుదేవ,ఎనఫ్ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అధికార వ్యామోహంతో ప్రజలపట్ల దురుసుగా ప్రవర్తిస్తూన్న అధికారుల దూకుడుకు ఉన్నత అధికారులు కళ్లెం వేయాలని బాధితులు వేడుకుంటున్నాను.

## 22వ డివిజన్‌లో అమ్మమాట... అంగన్వాడీ బాట నిర్వహణ



**కరీమాబాద్, జూన్ 14(పీపుల్స్ డైరీ ) :** వరంగల్ నగరంలోని 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలో అమ్మమాట అంగన్వాడీ బాటకార్యక్రమం స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్ ఆధ్వర్యంలో గణంగా నిర్వహించారు. కార్యక్రంలో మూడు సంవత్సరాల వయస్సు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించి తమ పిల్లలను విద్యావంతులుగా మార్చాలని కార్పొరేటర్ కుమార్ స్థానిక ప్రజలను కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం వద్ద వైద్యులసహకారంతో కంటిపరీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట స్త్రీశిషుసంక్షేమశాఖ సూపెర్వైసర్ టి.పద్మావతి, ఆర్.బి.ఎస్ కె. డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ గోవర్ధనదేవి,ప్రసాద్, ఎం. శివకుమార్, సౌభాగ్య, అంగన్వాడీ టీచర్స్ చిన్నబోయిన అరుణ రేఖ, నిర్మల, సౌభాగ్య, ఆశా కార్యకర్తలు శోభ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలుకు ప్రత్యేక అధికారిని నియమించాలి

వయోవృద్ధులు పోషణ సంరక్షణ చట్టం (సీనియర్ సిటిజన్స్ చట్టం) అమలుకు ప్రత్యేక అధికారిని నియమించాలి( జూన్ 15 ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా) నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరం కొడుకుల 'బిడ్డల నిరాదరణకు గురౌతున్న వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2007లో తల్లి తండ్రుల వయోవృద్ధుల పోషణ' సంరక్షణ చట్టాన్ని తీసుకొచ్చింది. ప్రతి డివిజన్ స్థాయిలో ఒక ట్రిబ్యునల్ కమిటీ ఏర్పాటుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధుల సమస్యల పరిష్కారం' సంక్షేమం 'హక్కుల రక్షణ కొరకు నియమావళిని రూపొందించారు. కమిటీకి "ఛైర్మెన్ గా" రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి వ్యవహరిస్తారు జిల్లా వికలాంగుల సహాయ సంచాలకులు 'వయోవృద్ధులు శాఖ సహాయ సంచాలకులు కన్వీనర్లుగా స్వచ్ఛంద సంస్థల నుండి ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులు వుంటారు .ఈ కమిటీకి కోర్టుకు వుండే అధికారాలు వుంటాయి. కమిటీ తల్లి తండ్రుల కేసులు విచారించి 90 రోజుల్లో తీర్పులు ఇస్తాయి. కాని క్షేత్ర స్థాయిలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం ఆశించిన విధంగా జరగడం లేదు. రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారి తన రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం వల్ల సమయం లేక పోవడం వల్ల వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోని స్థితి. దాపురించింది. రాష్ట్రంలో వృద్ధులను బెదిరించి వారి ఆస్తులను తమ పేరు మీద రాయించుకోవడం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఒంటరి వృద్ధులు ఆస్తులు కోల్పోయి బజారున పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్లు ఒంటరి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు పథకాలు ప్రవేశ పెట్టడం అభినందనీయం కానీ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరక్షరాస్యులైన వయోవృద్ధుల సంక్షేమం వారి హక్కుల రక్షణకు సమగ్రమైన చర్యలు చేపట్టాలి.వయోవృద్ధుల ఆస్తులు రాయించుకొని వారిని ఇంటి నుండి బైటకు గెంటివేస్తున్నారు.వృద్ధాశ్రమల్లో చేర్పిస్తున్నారు. బలవంతంగా వృద్ధుల చేత ఆస్తులు రాయించుకు న్నారు. ఇలాంటి సందర్భాల్లో ఆస్తి విక్రయానికి సంబంధించిన సొమ్ము వృద్ధుని ఖాతాలో జమ ఆయినా విషయం రూఢి చేసుకుని అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వృద్ధులు నిరక్షరాస్యులు వారికి బ్యాంక్ ఖాతాలు ఉండవు. డివిజన్ స్థాయి అధికారులు తమ రెగ్యులర్ ఉద్యోగ బాధ్యతల్లో తీరిక లేకుండా వుండం వల్ల. వయోవృద్ధుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. మండల స్థాయిలో సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకుప్రత్యేక అధికారిని నియమించాలి. ప్రభుత్వం ప్రతి మండల స్థాయిలో వయోవృద్ధులు సమస్యలు పరిష్కారం సంక్షేమం హక్కుల రక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. గ్రామసభ ' సీనియర్ సిటిజన్స్ చట్టం పట్ల అవగాహన కల్పించాలి గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామంలోని వృదుల సంఖ్య పై సర్వే నిర్వహించాలి. గ్రామసభలో వయోవృద్ధుల పోషణ 'సంక్షేమం 'హక్కుల రక్షణ' సీనియర్ సిటిజన్స్ చట్టంపట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. వృద్ధుల ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధి పథకాల మీధచర్చ జరగాలి. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వయోవృద్ధుల జనాభా సేకరించి ప్రతినెల వృద్ధుల కొరకు ఉచిత విధ్య ఆరోగ్య శిబిరంనిర్వహించాలి. ప్రతి గ్రామములో మహిళా సంఘాలు 'తల్లుల కమిటీలు మాదిరి వయోవృద్ధుల కమిటీ ఏర్పాటుచేయాలి. వయోవృద్ధులు సంక్షేమం కమిటీలుగా ఏర్పడాలి.. సీనియర్ సిటిజన్స్‌బి చట్టాలు బిమీడియా ప్రచారం చెయ్యాలి కేంద్రం వయోవృద్ధులు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన టోల్ ఫ్రీ నెంబర్14567 మీధ విస్తృత ప్రచారం చెయ్యాలి .మీడియా 'ప్రసార మాధ్యమాలు 'ఎలక్ట్రానిక్ మీడియా క్రియాశీల పాత్ర పోషించాలి. కేంద్ర ప్రభుత్వం 2007లో ప్రవేశ పెట్టిన తల్లితండ్రుల వయోవృద్ధులు పోషణ సంక్షేమం సంరక్షణ చట్టం మీధ వృద్ధులకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రామాల్లో వయో వృద్ధులను బెధిరించి ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు జరిమానాలు విధించి తిరిగి వయోవృద్ధుల ఆస్తిని వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొనే సమస్యలు జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికార్లకు నివేదించాలి. వృద్ధులను మానవ వనరుల అభివృద్ధికి సారథులుగా సమాజం ప్రభుత్వం గుర్తించాలి.



**నేదునూరి కనకయ్య అధ్యక్షులు**
తెలంగాణ ఎకనామిక్ ఫోరం, సమాజ ఆర్థిక అధ్యయన వేదిక
గ్రామం ' కల్లెపల్లి 'మండలం' బెజ్జంకి
జిల్లా' సిద్దిపేట 9440245771

## విద్యార్థి నాయకుడు ఆదిత్యపై హత్యాయత్నం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



**హుస్నాబాద్,జూన్ 13,( పీపుల్స్ డైరీ):** విద్యార్థి నాయకుని పై పదునైన ఆయుధాలతో హత్యయత్నం చేసిన కమ్యూనిస్టులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ హుస్నాబాద్ నగర కార్యదర్శి చరణ్ డిమాండ్ చేశారు.ఈరోజు హుస్నాబాద్ లో విద్యా సంస్థలను బందు చేసిన అనంతరం మల్లె చెట్టు చౌరస్తాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ...నిత్యం విద్యారంగ సమస్యలపై దేశ సమస్యలపై సామాజిక సమస్యలపై పోరాటం చేసే ఏబీవీపీ సిద్ధిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య పై కమ్యూనిస్టులు దాడి చేయడం బాధాకరం అన్నారు.కమ్యూనిస్టులకు మొదటి నుండి రాజ్యాంగం పైన ప్రజాస్వామ్యం పైన నమ్మకం లేదన్నారు.రక్తం మరిగిన కమ్యూనిస్టుల వల్ల ప్రపంచంలో ఇప్పటివరకు లక్షల మంది చనిపోయారు అన్నారు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆదిత్య నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలని రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి మద్దతు తెలుపాలని మాట్లాడినందుకు ఆయన పైన పదునైన ఆయుధాలతో హత్యాయత్నం చేయడం దారుణం అన్నారు రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని చెప్పినందుకు ఆదిత్య పై హత్యాయత్నం చేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట మెదక్ జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మిపతి, రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ పరశురామ్, నగరఉప అధ్యక్షులు రాజేష్,రాజు, రాహుల్ సంయుక్త కార్యదర్శులు అంజి, రాహుల్,సోషల్ మీడియా కన్వీనర్ భాను,కళ్యాణ్, రామ్, అరుణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

### తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం- డీఈవో వాసంతి



**నడికూడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాటలో భాగంగా శుక్రవారం రోజున సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారినీవాసంతి ముఖ్య అతిథిగా హాజరైనారు. వాసంతి ముందుగా సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి టెంకాయ కొట్టింది. అనంతరం వేద మంత్రోత్సవాల మధ్య పండితులు మంత్రాలు చదవగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డి ఈఓ విద్యార్థులను తన ఒడిలో కూర్చోబెట్టుకొని అక్షరాభ్యాసం చేయడం జరిగింది. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారీ కున్సోతు హనుమంత రావు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి, చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రకాష్‌రావు,చర్లపల్లి మాజీసర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, భీముడి లక్ష్మి తాళ్లపల్లి మంజుల శీలం సరిత విద్యార్థులను తమ ఒడిలో కూర్చోబెట్టుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం డిఇఓ అక్షరం అంటే నశించనీదని ,అభ్యాసం అంటే నేర్చుకోవడం అని అర్థం. వీటిని నేర్చుకోవడానికి చేసే తొలి ప్రయత్నమే అక్షరాభ్యాసం అని అన్నారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నాణ్యమైన విద్య లభిస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే జాయిన్ చేపించాలని,చర్లపల్లి ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని డిఇఓ మేడం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కున్సోతు హనుమంతరావు సిఎంఓ బద్దం బాల్రెడ్డి,స్కూల్‌కాంప్లెక్స్‌ప్రధానోపాధ్యాయులునూతి వేణుగోపాల స్వామి,చర్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ రావు ,అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రమా,పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజ్ కుమార్,మేకల సత్యపాల్,ఐఆర్‌టి రమేష్, అంగన్వాడీ టీచర్స్ భీమడి లక్ష్మీ, నందిపాటి సంధ్యా, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే ఇంటి ఆరోగ్యం

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..



**జమ్మికుంట,జూన్13(పీపుల్స్ డైరీ)...** జమ్మికుంట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేకకార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుద్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్‌హెచ్‌వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారని, అదేవిధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధిని అరికట్టాలన్నారు. ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్ లతో సంభవిస్తు న్నాయన్నారు. వాటిని ముందుగా పరీక్షలు నిర్వహించి, చిన్న గాయం ఉన్న పరీక్షలు నిర్వహించుకుని, వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. వైద్యులకు ఎటువంటి మొహమాటం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికి రక్షణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, వైద్యులు హిమబిందు, మహొన్నత పటేల్, కంటి వైద్యులు జలధర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణల, మెప్మా సి.ఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, ఏ.ఎన్ఏం లు రజిత, మంజుల, రాధ, సాజిద, కవిత మెప్మా అర్పిలు, సంఘ సభ్యులు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ
కరీంనగర్
శనివారం, 14 జూన్ 2025
సంపుటి : 15, సంచిక : 43


## రెండు కిడ్నీలు పాడైన పేద యువకుడికి ప్రాణబిక్ష పెట్టండి

**దయార్థహృదయులు మానవత్వంతో ఆదుకోండి...**




**హన్మకొండ,జూన్13(పీపుల్స్‌డైరీ) :** రెక్కాడితే డొక్కాడే ఓ నిరుపేద యువకుడు రెండు కిడ్నీలు పాడై డయాలసిస్ చేయించుకుంటూ గత 4సంవత్సరాల నుండి మృత్యువుతో పారాడు తున్నాడు. వివరాలోకి వెళ్లితే...వర్ధన్నపేట నియోజకవర్గం దేవన్నపేట గ్రామానికి చెందిన 19సంవత్సరాలవయస్సు ఉన్న సందెలచందు ఎలాంటి ఆస్తిపాస్తిలేదు ఉండేందుకు ఇల్లు కూడ లేని కడుబీదవాడు.ఇతనికి తల్లి లేదు తండ్రి అలెగ్జాండర్ కూలి పని చేస్తూ గత నాలుగు సంవత్సరాల నుండి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.ఈయన రెండు కిడ్నీలు పాడై ప్రస్తుతం కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వారంలో రెండు సార్లు డయాలసిస్ చేపించుకుంటున్నాడు.కాని అతనికి మెరుగైన వైద్యం అందిస్తే బతుకుతాడని ఆతన తండ్రి అలెగ్జాండర్ కనీరుపెట్టుకుంటున్నాడు. స్థానిక ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సందెల చందుకు హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందించే విధంగా ఎల్‌వోసి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,మానత్వంతో దయార్థహృదయులు మానవత్వంతో సహాయం అందించాలని సందెల చందు తండ్రి అలెగ్జాండర్ వేడుకుంటున్నాడు.

## అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సంతాపం సుజాత విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు




**హసన్‌పర్తి,జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకరమైన విమాన ప్రమాదం లో అనేకమంది అమూల్యమైన ప్రాణాలు కోల్పోయినందుకు సుజాతవిద్యా నికేతన్ హైస్కూల్, హసన్ పర్తి విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేసారు.ఈసంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ, మృతులఆత్మకుశాంతి చేకూరాలని, వారికుటుంబాలకు భగవంతుడు బలంప్రసాదించాలనిప్రార్థించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో మృతుల ఆత్మశాంతికి 2నిమిషాల మౌనినివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నేతలు పనిచేయాలి



**రాయపర్తి,జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తిమండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో.. రానున్న స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తలందరూ అవలంబించవలసిన వ్యూహాలపై గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించినా రాయపర్తి మొదటి ఎంపీటీసీ కో-ఆర్డినేటర్ ఉళ్లెంగుల యాదగిరి,రాయపర్తి రెండవఎంపీటీసీ కో-ఆర్డినేటర్ పెండ్లిమహేందర్ రెడ్డి,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు,ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు,ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్, మండల ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నరు.

## ఎస్సై తాజుద్దీన్ ఆకస్మిక బదిలీ



**ఏటూరునాగారం,జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ఏటూరు నాగారం మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తాజుద్దీన్ ఆకస్మిక బదిలీ అయ్యారు. ఎస్సై తాజుద్దీన్ ను భూపలపల్లి ఎస్పీకి అటాచే చేసినట్లు తెలుస్తుంది. కాగా వాజేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాజ్‌కూమార్‌ను ఏటూరునాగారం ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇదీలా ఉండగా ఏటూరునాగారం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై తాజుద్దీన్ ఫ్రెండ్లీ పోలిస్ అమలు విధానంలో మండల వ్యాప్తంగా ప్రజల నుండి మంచి పేరుంది.అక్రమ పశురవాణా, పేకాట, అక్రమ ఇసుక రవాణా, గంజాయి వంటి అక్రమాలను అరికట్టడంలో కీలకంగా వ్యవహరిస్తూ తనదైన శైలిలో పనిచేశారు.గోత్తికొయవాసులకు నిత్యం అందుబాటులో ఉంటూ పలు సేవలు అందించారు. జాతీయ రహదారిపై నెలకొన్న గుంతల సమస్యలను పలుమార్లు ఆయన సొంత ఖర్చులతో మరమత్తులు చేపించి మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ఎస్సైగా అవార్డు అందుకున్న తాజుద్దీన్ ఆకస్మికంగా బదిలీ కావడం పై స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి.

ఘనంగా మహేష్ చంద్ర విలేఖరి జన్మదిన వేడుకలు.

## భాగ్యనగర్ కాలనీలోని మీడియా ఆఫీస్‌లో ఘనంగా మనం విలేఖరి మహేష్ పుట్టినరోజు వేడుకలు



**కూకట్‌పల్లి,జూన్ 13 పీపుల్స్ డైరీ)..** మనం తెలుగు దిన పత్రిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేష్ పుట్టినరోజు సందర్భంగా, కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని మీడియా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ,సేవా తత్పరులు దాసరి రాహుల్ ప్రదీప్, కూకట్ పల్లి విలేకరులు ఈప్ప రాకేష్,బుల్లెట్ రవి, రవీందర్, అర్జున్, మారుతి సాగర్, అనిల్ యాదవ్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి,పూల మొక్కలను అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు**

**ఎటూరు నాగారం జూన్ 13 (పీపుల్స్ డైరీ):** పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తాడువాయి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో తాడువాయి మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం సమావేశం మండల ఇన్చార్జి గోసంగి దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెస్‌పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగల హాజరై మాట్లాడుతూ...పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు మండలం లోని అన్నిగ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గద్దెల నిర్మాణం చేయాలని అదేవిధంగా ప్రతి గ్రామంలో పెద్దఎత్తున జులై7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కులపెద్దలను పార్టీల కతీతం గా ఆహ్వానించి సత్కరించడం చేయాలి. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు కరుణాకర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత, ఎమ్మార్పీఎస్ నాయకులు మంతెన సారంగపాణి మాదిగ, వంకాయల సతీష్ మాదిగ, మంతెన అన్వేష్ మాదిగ, మంతెన శివశంకర్ మాదిగ, మెంతన నాగరాజు మాదిగ, మంతెన చిరంజీవి మాదిగ, మబ్బు నరేష్ మాదిగ, పుల్లూరి నర్రాజు మాదిగ, కోకిల నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసౌభాగ్యం

**అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు**

**పాఠ్యపుస్తకాలు,నోటుబుక్స్,యూనిఫార్మ్‌ల పంపిణీ చేసినమాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి**



**రంగారెడ్డి,జూన్ 13(పీపుల్స్ డైరీ) :** సమాజఅభివృద్ధికి మూలం విద్యేనని నమ్మే ప్రముఖ ప్రజా ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన ప్రత్యేక విద్యా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల శిక్షణాసాధనాలైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, మరియు స్కూల్ యూనిఫార్ములు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపింది.పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించడంతో, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాలశ్రవణ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్య ఎవరికి అయినా పునాదని.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన తరగతులకు చెందిన వారని ఆమె అన్నారు.వారు బాగుపడాలి అంటే పాఠ్య వనరులు,ప్రోత్సాహం,తగిన శిక్షణ అవసరమని ఆమె అన్నారు.ఈ చిన్నపాటి కృషి వారి భవిష్యత్ నిర్మాణానికి కొంత తోడ్పడాలని నాఆశ అని ఆమె తెలిపారు.చిన్నారి హక్కు చదువుఅని,చదువు వృద్ధికి అడ్డుగాఉండకూడదనిపేర్కొన్నారు.అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లోని పరిస్థితులు మెరుగయ్యాయని, ఉపాధ్యాయుల కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రతిఒక్కరు ఒకఅడుగు వేస్తేనే సమాజం ముందుకుసాగుతుందనిఆమె అన్నారు. రాజకీయ నాయకులు కేవలం పదవుల్లో మాత్రమే కాకుండా, పదవికి ముందు మరియు తరువాత కూడా సేవా దృక్పథంతో ఉండాలి అంటూ సమాజ సేవ పట్ల తన అంకితభావాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఏంఈఓ చంద్ర శేఖర్, ఇంచార్జీ ఎంపిడిఓ కిష్టయ్య, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు విద్యావతి,పాఠశాల ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీతారామ్, అపర్ణ, స్వప్న, లోకేశ్వరి,మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నాయకులు కర్ణాకర్ రెడ్డి,అనసూయ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దివ్య సింగ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి,అంగన్వాడీ టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యా సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు వారి భావోద్వేగాలను పంచుకుంటూ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డిలను కృతజ్ఞతలతో సత్కరించారు.

## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**వీణవంక,జూన్13( పీపుల్స్‌డైరీ)** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాం.ఈవారం17వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసినవారు. ముద్దసాని చైతన్య జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు ముద్దసాని సంధ్యారాణి-విద్యాసాగర్ నానమ్మ-తాత ముద్దసాని సుగుణ-కిష్టయ్య. గ్రామం:మల్లారెడ్డిపల్లి, ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ. ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీపెద్దమ్మతల్లి భక్తుల కోరినకోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువ బడుతుంది.పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లుగాని, డిస్పోజల్ గ్లాసులుగాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు. ఈచక్కటి కార్యక్రమానికి దాతలుముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరారు. అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

## ట్రైనింగ్ పొందిన మేస్త్రీలకు పీఎం విశ్వకర్మ కిట్లు పంపిణి

**బీజేపీ మండల అధ్యక్షురాలు**



**ఏటూరునాగారం జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** శుక్రవారం రోజున కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో పీఎం విశ్వకర్మ ట్రేనింగ్ పొందిన మేస్త్రిలకు 25000వేల రూపాయలు విలువ చేసే ట్రేనింగ్ పొందిన బెనిఫియర్స్ కు బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క పంపిణి చేశారు.అదేవిదంగా దుర్గంసమ్మక్క మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందచేసి నిరుపేదలను అభివృద్ధి చెయ్యడమే లక్ష్యాంగా కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లక్ష రూపాయలు లోన్‌తో పాటు పీఎం విశ్వకర్మ ద్వారా 25000 రూపాయల కిట్లు ట్రేనింగ్ ఇచ్చి పంపిణి చెయ్యడం జరిగిందని అన్నారు. ఈ సమావేశం లో మండల ప్రధాన కార్యదర్శి జనగాం ఆనంద్ ట్రైనింగ్ తీసుకున్న బెన్ఫియర్స్ బిరెల్లి సంతోష్,కోడెల రవీందర్, బౌత్‌కిసాన్, కుమ్మరి శ్రీను,జాడి సమ్మక్క, భౌత్ రంజిత్, సునార్కని గోవర్ధన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలు తొలగింపు



**కమలాపూర్,జూన్13 (పీపుల్స్ డైరీ)** కమలాపూర్ మండల కేంద్రం నుండి కానిపర్తి గ్రామం వరకు ఉన్న రోడ్డులో ఇటీవల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ ప్రమాదాలకు గల కారణం రోడ్డుకి ఇరువైపుల ఉన్న చెట్లు అడ్డంగా ఉండడం.ఈ సమస్యని పరిష్కరించడానికి కానిపర్తి యువత ఆధ్వర్యంలో కమలాపూర్ సీఐ ఈ హరికృష్ణ నేతృత్వంలో ఆ చెట్లను శు క్రవారం తొలగించారు.ఈకార్యక్రమం వల్లరోడ్ భద్రతమెరుగుపడి ప్రమాదాలు తగ్గుతాయని కానిపర్తి గ్రామ యువత,స్థానిక ప్రజలు ఈకార్యక్రమానికి సహకరించడం అభినంద నీయం అనిసీఐహరికృష్ణఅన్నారు.కార్యక్రమంలోహుజూరాబాద్‌అసెంబ్లీయూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధర్మల శ్రీకాంత్,అరుణ్,రమాకాంత్,గణేష్,నానిఇంకాగ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ బిటెక్ మొదటి సంవత్సర ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల



**వీణవంక,జూన్13(పీపుల్స్‌డైరీ)** మండలంలోని విద్యార్థులకు బాసర ఆర్‌జియుకేటీ ఐఐఐటి 2025-26 కళాశాల ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీటెక్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుతం 10.వ తరగతి విద్యార్థుల మార్కుల ఆధారంగా సీట్లు భర్తీ చేస్తారు.బాసర ఐఐఐటీ లో మొత్తం 1650 సీట్లు ఉంటాయి. చివరి తేదీ జూన్ 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి అని పాడిఉదయ్‌నందన్ రెడ్డి తెలిపారు. మోడరన్ విలేజ్ విషన్ (ఆధునిక గ్రామదర్శిని) కంప్యూటర్ సెంటర్లో బాసర ఐఐఐటీ అడ్మిషన్ కోసంఆన్లైన్లో ఉచితంగా అప్లైచేయడం జరుగుతుంది.అని తెలిపారు కావున విద్యార్థులు పదో తరగతిలో మీకు ఎక్కువ మార్కులు వచ్చి ప్రభుత్వ స్కూల్లో చదివిన విద్యార్థులకి 24 మార్కులు అదనంగా కేటాయిస్తారు,మంచి అవకాశం అర్హులైన విద్యార్థులు అందరూ అప్లై చేసుకోవాలి. వారు తెలిపారు. వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఆర్ జియుకేటీ. ఏసి.ఇన్‌లో చూడండి.నాణ్యమైనమంచి ఉన్నతవిద్యను అభ్యసించగలరని కోరుకుంటున్నాం.

## మహిళా కమిషన్ చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లంతకుంట,జూన13(పీపుల్స్‌డైరీ) :** హైదరాబాదులో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలేరామారావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చిత్రపటం లడ్డు,స్వామివారి ముత్యాల తలంబ్రాలు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళాకమిషన్ చైర్మన్‌ని ఒకసారి దేవస్థానం దర్శనం కోసం రావాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తగోడిశాలపరమేష్ కాంగ్రెస్‌పార్టీసీనియర్‌నాయకులుసలీం,లాల పాల్గొన్నారు.

## కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభం



**కమలాపూర్ జూన్ 13(పీపుల్స్ డైరీ):** కమలాపూర్ మండల పరిధిలోని కానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ కావడంతో మొట్టమొదటిగా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జనగాని శివకృష్ణ గౌడ్, నరెడ్ల లక్ష్మి, నరెడ్ల నరసింహారెడ్డి పేరు మీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనగాని శివకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు. పేద ప్రజలకల ఇల్లు అని ఆ కలను ఇందిరమ్మ ఇళ్లపథకం ద్వారా కాంగ్రెస్‌పార్టీ నిజం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి రాజ్‌కుమార్ గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సంతోష్ గౌడ్, ఉపసర్పంచ్ దబ్బేటఅశోక్, నరెడ్ల లక్ష్మి , సీతారాంరెడ్డి, జనగాని చంద్రశేఖర్, జనగాని కరుణాకర్,తోకల విజయేందర్‌రెడ్డి, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**సైదాపూర్ మండల స్థాయి ఎంపిక పోటీలు**

**హకీంపేట్ -కరీంనగర్ అదిలాబాద్**

**2025 -26వ సంవత్సరానికి గాను**

**నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థినీ విద్యార్థుల ఎంపిక**



**సైదాపూర్ జూన్13 (పీపుల్స్‌డైరీ)** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025-26 విద్యాసంవత్సరానికిగాను నాలుగోవతరగతిలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడ మైనది మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ హకీంపేట్, కరీంనగర్, అదిలాబాదులో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది. 18బి06బి2025 జూన్ మండల స్థాయి ఎంపిక క్రీడా పోటీలు జెడ్ పి ఎస్ ఎస్ వెనీకేపల్లి క్రీడా మైదానంలో జరుపబడును, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23బి06బి2025 జూన్ నుండి 26బి06బి 2025 జూన్ వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1నుండిజులై 5వరకు ఎంపిక జరుగుతుంది. హకీంపేటలో బాలురులకు 20సీట్లు బాలికలకు20సీట్లు కరీంనగర్‌లో బాలురుల కు 20సీట్లు బాలికలకు 20 సీట్లు అదేవిధంగా అదిలాబాదులో బాలురకు 20 సీట్లు బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుంది. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ,ఎత్తు ,బరువు, మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకుగాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు.

**వయసు ధృవీకరణ**

పోస్టర్,బోన్ అబ్ నార్మలిటిస్‌లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తారు. 01-09-2016 నుండి 30-8- 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు. దివి: 07- 6- 2025 నుండి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 15/06/2025 లోపు చేసుకొనవలయును విద్యార్థిని విద్యార్థులు తమ మొబైల్ నుండి కానీ, లేదా tgss.telangana.gov.inలో తమ వివరాలు నమోదు చేసుకోనవచ్చు. అదేవిధంగా ఈ ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు ఒకప్రత్యేక క్యూఆర్‌కోడ్‌ను కూడా రూపొందించి విద్యార్థిని విద్యార్థుల కు అందుబాటులో ఉంచడం జరిగింది. మరింత సమాచారం కొరకు పరీక్షలు నిర్వహించే తేదీ ప్రదేశము మరియు ఇతర వివారాలకు సంబంధిత జిల్లా క్రీడా మరియు యువజనశాఖ అధికారులను సంప్రదించాలని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి .ఒక ప్రకటనలో కోరారు. ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగాఉండేవిధంగాఅవసరమైన అన్నిచర్యలను తీసుకుంటు న్నామని..మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డిగారు మరియు మండల ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ప్రతిమ 9618646329 తెలిపారు.

## ముల్కనూర్ ఎస్.బి.ఐ ఆధ్వర్యంలో

# వ్యవసాయ రుణాలపై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి,జూన్13(పీపుల్స్‌డైరీ):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వ్యవసాయ రుణాలపై ముల్కనూర్ ఎస్బిఐ బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులు శుక్రవారం మండలంలోని వేలేరు,ముల్కనూర్ లో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సు లో రైతులు తమ వ్యవసాయ అవసరాలకు తగిన రుణాలను ఎలా పొందాలనే దానిపై,బ్యాంకులు అందించే వ్యవసాయ రుణ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముల్కనూర్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ రైతులు సకాలంలో క్రాఫ్ లోన్ రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అలాగే కొత్త క్రాఫ్‌లోన్ రుణాలు,మార్టగేజ్ లోన్స్,స్వయంసిద్ద రుణాలు,వ్యాపార రుణాలు,పొదుపు రుణాల గురించి వివరించారు. ఖాతాదారులు తమ మొండి బకాయిలను వన్ టైం సెటిల్మెంట్ ద్వారా వీలైనంత త్వరగా సెటిల్మెంట్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ రుణాలు,వాటి రకాలు, వడ్డీ రేట్లు, రుణం పొందే విధానం,తిరిగి చెల్లించే విధానం, రుణం కోసం అవసరమైన పత్రాలు,తక్కువ వడ్డీతో సులభంగా రుణాలు పొందడం,ప్రభుత్వం అందించే రాయితీలు,పథకాల గురించి రైతులకు వివరించారు. ఎస్బిఐ అందిస్తున్న ప్రమాద భీమా పాలసీల గురించి వివరిస్తూ సంవత్సరానికి రూ.436 తో నాలుగు లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పాలసీ,రూ.20 తో రెండు లక్షల ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,రూ.2000తో 40 లక్షల ప్రమాద బీమా పాలసీలు చేసుకోవాలని,ప్రమాదవశాత్తు ఆ వ్యక్తి మరణిస్తే ఆ మొత్తం నామినీకి అందుతుందని తెలిపారు. ఎస్బిఐ బ్యాంకులో ముద్రలోన్స్,డెయిరీ లోన్స్,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎంఈజీపి లోన్స్,(ఎన్‌ఎల్‌ఎం) పశువుల పెంపకం,పాడి పరిశ్రమ లోన్స్,వ్యవసాయానికి సంబంధించి హార్వెస్టర్స్,కమర్షియల్ వెహికల్ లోన్స్,రైతులకు అందించే పంట రుణాలు,వ్యవసాయ ఆధారిత రుణాలను సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. మహిళా స్వయం సహాక బృందాలకు హామీ లేకుండా 20 లక్షల వరకు రుణాలను అందిస్తామన్నారు. మహిళలకు ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ నాగరాజు,అకౌంటెంట్ శ్రీనివాస్,ఫీల్డ్ ఆఫీసర్ పవన్, సాయికుమార్ పాల్గొన్నారు

# ప్రజల కోసం పోరాడేది సిపిఐ ఎర్రజెండానే..

**సిపిఐ జిల్లా 4వ మహాసభల ఆహ్వాన సంఘం సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



**హుస్నాబాద్, జూన్ 13, (పీపుల్స్ డైరీ)** దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ ఒక్కటేనని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో సిపిఐ 4వ జిల్లా మహాసభల జయప్రదం కోసం అహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. మహాసభ ఈ నెల 27న జరగనున్నది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వెంకటరెడ్డి మాట్లాడుతూ సిపిఐ ప్రజలకోసం అలుపెరుగని ,రాజీలేని పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసిన ఘన చరిత్రగల ఏకైక పార్టీ సిపిఐ ఓక్కటేనని అన్నారు. దేశంలో బిజెపి పాలన మతోన్మాదం పెచ్చరిల్లిపోతుందని,ఆపరేషన్ కగార్ పేరుతో అడవులను జల్లెడపడుతూ,ఆదివాసీలను చిత్ర హింసలు పెడుతూ,రాజ్యాంగ బద్ధంగా ప్రజలకు అందాల్సిన ఫలాలు అందడంలేని, విద్యా,వైద్యం, అడవుల్లో ఉండే ఖనిజ సంపద,దున్నే వానికే భూమి ఇవ్వాలని దేశంలో స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న మావోయిస్టులను భారత సైన్యంతో మన దేశ పౌరులను అతికిరాతకంగా చంపడమేమిటని చాడ వెంకటరెడ్డి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిషాలను ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్ వెంటనే ఆపివేయాలని లేకుంటే ప్రజలతో దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతదని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సిపిఐ జిల్లా మహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,అహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శిగా హుస్నాబాద్ మండలం కార్యదర్శి గడిపె మల్లేశ్,ఉపాధ్యక్షులుగా జాగీర్ సత్య నారాయణ,పోతిరెడ్డి వెంకటరెడ్డి,కిష్టపురం లక్ష్మణ్,కనుకుట్ల శంకర్,యెడల వనేష్,అందే అశోక్,బట్టు దయానంద్ రెడ్డి, కోశాధికారిగా ఎగ్గోజు సుదర్శన్ చారి లతో ఆహ్వాన సంఘం వేయడం జరిగింది.

**హుస్నాబాద్ మండల సిపిఐ కార్యదర్శిగా గడిపె మల్లేశ్ ఏకగ్రీవంగా ఎన్నిక.**





మండలంలో నిరంతరం ప్రజ సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా పనిచేస్తున్న హుస్నాబాద్ కు చెందిన గడిపె మల్లేశ్ ను మండల కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మంద పవన్ సమక్షంలో మండల కార్యదర్శిగా గడిపె మల్లేశ్ ను సహాయ కార్యదర్శిగా పోదిల కుమారస్వామి,గూడ పద్మ, కోశాధికారిగా ఐలేని సంజీవరెడ్డిలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుస్నాబాద్ పట్టణ శాఖ కార్యదర్శిగా ఎగ్గోజు సుదర్శన్ చారి,సహాయ కార్యదర్శులుగా జనగాం రాజ్ కుమార్,రోళ్ళు భాగ్యలక్ష్మి కోశాధికారిగా ఐలేని మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**ఎవరిది ఇ పాపము..మూగా జీవిమృతి..**



**జమ్మికుంట,జూన్ 13 (పీపుల్స్‌డైరీ)** జమ్మి కుంట మున్సి పాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామంలో రెండో వార్డ్‌కి చెందిన మారపల్లి పద్మ అను ఒంటరి మహిళకు చెందిన గేదె విద్యుత్ శాకుకు గురై చనిపో వడం జరిగింది, సుమారు లక్ష రూపాయల విలువ చేసే సూటి గేదే చనిపోవడం చూశి పద్మ షాకుకు గురవడం జరిగింది. భర్తలేనిపద్మకి జీవనాధారం పాలతో వెచ్చే ఆదాయంతో జీవనము కొనసాగిస్తుంది.ఏ ఆధారం లేని ఆ మహిళను అధికారులు వెంటనే స్పందించి తనని ఆదుకో వాలని మారపెల్లి పద్మ విలపించిన తీరు అందరిని కలిచివేసింది. మంచినీటి పైప్ లైన్ కోసం జేసీబీ తో కాలువ తవ్వగా సెంట్రల్ లైటింగ్ యొక్క కరెంటు వైర్లు భూమిలో నుండి పైకి రావడం వల్ల ఆ వైర్లను అలాగే నిర్లక్ష్యంగా వదిలేయడంతో కరెంట్ షాక్ కు గురై గేదే చనిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

## వంగపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూసదస్సు నిర్వహించిన డిప్యూటీ తాసిల్దార్ శోభారాణి




**కమలాపూర్,జూన్13 (పీపుల్స్ డైరీ)** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతోరైతులకు కలిగే ఉపయోగాలగూర్చిసవివరంగా వివరించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి నది. ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ మార్కెట్ డైరెక్టర్ ఓర్సు తిరుపతి, డిప్యూటీ తాసిల్దార్‌శోభారాణి, కాంగ్రెస్ నాయకులు పోడేటి బిక్షపతి, కొండతిరుపతి,గూడెపుమొగిలయ్య,సాంబయ్య,రవీందర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ హెూలాద్రి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**పీపుల్స్‌డైరీ: శంకరపట్నం13:** శంకరపట్నం మండలం, కాచాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం "అమ్మ మాట అంగన్‌వాడీ బాట' కార్యక్రమం ఫ్రైడే సభను అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీమతి పద్మ అధ్యక్షతనఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో శ్రీమతి మేడం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా,3నుండి5 సంవత్సరాల వయస్సున్న, బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి, వారి ఇళ్ళకు వెళ్లి అంగన్‌వాడీ కేంద్రానికి ఆహ్వానించారు. అంగన్‌వాడీకి పిల్లలను పంపడం వల్ల కలిగే ప్రయోజనాలను, విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న వివిధ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనంగా, పోషణ వాటిక కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్ఎం బీసీ ప్రణీత, కారోబార్, వీవో, అంగన్‌వాడీ టీచర్, ఆశాకార్యకర్తలు, తల్లులు పిల్లలుపెద్ద సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమం ద్వారాపిల్లలవిద్యపట్ల అవగాహన కల్పించడం, అంగన్‌వాడీ సేవలనుప్రోత్సహించడం జరిగిందన్నారు.

## కన్నాపూర్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ



**పీపుల్స్ డైరీ: శంకరపట్నం13:** శంకరపట్నం మండలం కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జీవన్ రెడ్డి, ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మరియు యూనిఫామ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌జ్యోతి ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, గ్రామమాజీ ప్రజాప్రతినిధులు కాటంవెంకట రమణా రెడ్డి,రాజు, మహిళా సమైక్యసంఘాలసభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు అండగా నిలవాలన్నారు.

## ఘనంగా అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**వీణవంక సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి**



**వీణవంక,జూన్13 (పీపుల్స్ డైరీ)** మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో హుజురాబాద్ ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేస్తూ, సామూహిక అక్షరాభ్యాసాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెక్టర్ సూపర్వైజర్ జి.రమాదేవి హాజరై మాట్లాడుతూ. ప్రీ ప్రైమరీ పిల్లలకు అక్షరాభ్యాసంతో చదువు నేర్చుకోవడం ఆరంభం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, అంగన్వాడి కేంద్రాలలో ప్రీ ప్రైమరీ పిల్లలకు ఆంగ్ల విద్యను అందించడంలో అంగన్వాడీ టీచర్లు సంసిద్ధతతో ఉన్నారని, అంగన్వాడీ కేంద్రాలు ఆలనా- పాలనా కేంద్రాలుగా పేరుగాంచాయని అన్నారు. మండల కేంద్రంలోని ఏరియా సమీపంలో ఉన్న ప్రైమరీ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసాన్ని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలలో ప్రభుత్వ టీచర్లు, అంగన్వాడి టీచర్లు, తల్లులు, ప్రీ ప్రైమరీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పంతిని పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**వరంగల్ జూన్ 13(పీపుల్స్ డైరీ)** వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక పాఠశాల పంతిని అయినవోలు మండలం యందు శుక్రవారం రోజున బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పులిఆనందం,పాఠశాలప్రధానోపాధ్యాయులుగుర్రపు రాజు, వేణుగోపాల్,జక్కంకిషన్,సుప్రజా,సునీత,భాగ్యలక్ష్మినిర్మాల, రవీందర్, రవికుమార్,వెంకట్రాంరెడ్డి,బాబు,ఉపేంద్ర,స్వాతి ,చందు మాధురిరెడ్డి పాల్గొన్నారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను వారు కోరినారు.

## కరీంనగర్-తిరుపతి ట్రైన్‌కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు..ప్రణవ్.



South Central Railway
Press Release

PR No. 161 Dt: 12th June, 2025

Eight Special Trains between Tirupati and Karimnagar

| Sl. | Tr. No. | From - To | Days of Run | Date of Journey | No. of Service |
|---|---|---|---|---|---|
| 1 | 02761 | Tirupati - Karimnagar | Sun | 06.07.2025 to 27.07.2025 | 04 |
| 2 | 02762 | Karimnagar - Tirupati | Mon | 07.07.2025 to 28.07.2025 | 04 |



**హుజురాబాద్ జూన్ 13(పీపుల్స్ డైరీ)** ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి,కృషి చేసిన మంత్రి పొన్నంప్రభాకర్‌కు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండిసంజయ్‌కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్‌గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు. ప్రస్తుతం ఎంపీగా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్‌ల అభివృద్ధికి తగిన నిధులు తీసుకురావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంటలో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## హుస్నాబాద్ అక్కన్నపేట చౌరస్తాలో

**ఇరుకుగా డ్రైనేజీ నిర్మాణాలు.**



**హుస్నాబాద్,జూన్ 13,( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణం అక్కనపెటచౌరస్తాలో నిర్మిస్తున్న డ్రైనేజ్ చాలా ఇరుకుగా ఉన్నది. వర్షాకాలంలో పోతారం నుండి నాగారం రోడ్ నుండి విపరీతమైన వరద రావడంప్రతిసారి చూడటం జరుగుతుంది. పలు దుకాణాలకు వరద నీరు వెళ్లడం వల్ల షాపులలో వారి యొక్క సామాగ్రి, ఫర్నిచర్ వస్తువులు ధ్వంసమైలక్షల రూపాయలనష్టం జరుగుతున్న సందర్భాలు పలు సార్లు చూసాం, పలుసార్లు డ్రైనేజీలు కట్టిన అక్కన్నపేట చౌరస్తాలో డ్రైనేజీలు కూల్చడం మళ్ళీ కట్టడం గత 12 ఏళ్లలో మామూలు అయిపోయింది. ఇ విషయంలో మంత్రిపొన్నము ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ శాశ్వతంగా వచ్చే వర్షాకాలంలో ఇబ్బందులు కాకుండా అక్కన్నపేట చౌరస్తాలో డ్రైనేజీ వెడల్పు పెంచాలని బిఎస్పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది.

# నాట్ల కంటే ముందే రైతుల్లో భరోసా నింపుతాం




## అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు రోగాలు రావు

### రఘునాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేశారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా





పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి.పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గణపురం, జూన్ 13 (పీపుల్స్ డైరీ):** గణపురం, చెల్పూర్, కొండాపూర్ గ్రామాల్లో నేడు (రెండవ శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు చెల్పూర్, కొండాపూర్ 33/11కేవీ సబ్ స్టేషన్ మరమత్తులు ఉన్నందున సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 గంటల నుండి 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకరించాలని కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత




**చిట్యాల, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన దొడ్ల రమణారెడ్డి 8 నెలల క్రితం పోగొట్టుకున్న తన రియల్ మీ ఫోన్ ను హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి శుక్రవారం బాధితుడికి అప్పగించారు. అట్టి మొబైల్ ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కానిస్టేబుల్ లాల్ సింగ్ గుర్తించి తీసుకురాగా ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మొబైల్ ని గుర్తించి బాధితుడికి అందజేశారు.

## ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నేడు మదన్ లాల్ సంస్మరణ సభ



**ఖమ్మం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభను జెడ్పీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 14న శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యావంతుడిగా.., సర్పంచ్ స్థాయి నుంచి క్రమక్రమంగా వైరా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన మదన్ లాల్ సేవలు మరువలేనివని అన్నారు. బంజార జాతికి అందించిన సేవలు మరువలేనవని, అలాంటి నాయకులను గుర్తు చేసుకుంటూ.. సంస్మరణ సభలు నిర్వహించుకోవడం వారికి అందించే నిజమైన నివాళి అని భద్రు నాయక్ పేర్కొన్నారు. ఎల్ హెచ్ పీఎస్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా హాజరై నివాళు లర్పించాలని పిలుపునిచ్చారు.

## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

**ఖమ్మం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో- ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో- ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్

## టిపిసిసి ప్రధాన కార్యదర్శులను సన్మానించిన పొదెం వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ఇటీవల ఏఐసీసీ ప్రకటించిన టీపీసీసీ కార్యవర్గంలో భద్రాద్రి జిల్లా నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన నాగా సీతారాములు, మోతుకూరి ధర్మారావు, నల్లపు దుర్గాప్రసాద్ లను భద్రాచలంలోని తన స్వగృహంలో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ... కొత్త బాధ్యతలు చేపట్టిన నాయకులు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ, వరంగల్ కలెక్టర్లను కలిసిన కమిషనర్...



**మట్టెవాడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** బల్దియా కమిషనర్‌గా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయి హన్మకొండ వరంగల్ జిల్లా ల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డా.సత్య శారద లను ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్లు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు



## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల బాధితులకు అప్పగింత

### ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2276 మొబైల్ ఫోన్లను రికవరీ

**ఖమ్మం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను (సిఈఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లాఅండ్ఆర్డర్ ప్రసాద్‌రావు తెలిపారు. పోగొట్టుకున్న/ చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నా రు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు (సిఈఐఆర్) పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న... నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించ నవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com